సూర్య
www.suryaa.com
18 వ వసంతంలోకి ...

మంగళవారం 25 ఫిబ్రవరి 2025 , పేజీలు 05

అదిలాబాద్ - మంచిర్యాల



సూర్య
www.suryaa.com

★ నిర్మల్ ★ కొమురంభీం ఆసిఫాబాద్




# పోటీకి నిలబడని బీఆర్ఎస్ కాంగ్రెస్‌ను ఎలా ప్రశ్నిస్తారు.?

## - పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**మంచిర్యాల ఫిబ్రవరి 24, సూర్య మేజర్ న్యూస్**
బీఆర్ఎస్ పాలనలో నిరుద్యోగులను ముప్పుతిప్పలు పెట్టారని.. పదేళ్ల పాటు కోచింగ్ సెంటర్ల చుట్టూ తిప్పారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు.నేను చెప్పింది నిజమైతేనే మాకు ఓటు వేయండి అని కోరారు.ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంచిర్యాల జిల్లా నస్పూర్ మండలంలో శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పట్టభద్రుల సమావేశానికి టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు,స్త్రీ శిశు సంక్షేమశాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క , రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలసి సీఎం ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ( మిగితా...2లో )

# ప్రతి మహిళ

## ఆర్థిక క్రమశిక్షణ పాటించాలి

### .... జిల్లా కలెక్టర్ రాజార్షి షా

**అదిలాబాద్ : ఫిబ్రవరి 24 మేజర్ సూర్య న్యూస్:**
మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అందుకు తప్పనిసరిగా బాధ్యతగా డబ్బును పొదుపు చేసి ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని జిల్లా



కలెక్టర్ అన్నారు.ఆర్.బి.ఐ వారి వార్షికోత్సవంలో భాగంగా ఆర్థిక వార్షికోత్సవం నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమం కలెక్టర్‌క్యాంపు కార్యాలయంలో గోడ ప్రతులను అధికారులతో కలిసి విడుదల చేశారు.ఈనెల 24 నుండి 28 వరకు మహిళల ఆర్థిక అక్షరాస్యత మహిళల శ్రేయస్సు కోసం జిల్లాలోని జిల్లాలోని వివిధ ప్రాంతాలు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ ఉత్పల్ కుమార్ ,జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ పద్మభూషణ్ రాజు,టిజిబీ రీజనల్ మేనేజర్ ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి,ఫిబ్రవ24, సూర్య మేజర్ న్యూస్ :**
ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిచాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని మంచిర్యాల పట్టణంలో గల మాతశిశు ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు,ల్యాబ్,మందుల నిల్వలు,రిజిస్టర్లు పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళ- శిశువుల సంక్షేమంలో భాగంగా ప్రత్యేకంగా మాతాశిశు ఆసుపత్రిని ఏర్పాటు చేసి సేవలు అందించడం



జరుగుతుందని,ఆసుపత్రికి వచ్చే వారితో మర్యాదగా వ్యవహరిస్తూ వారికి అవసరమైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. గర్భిణుల వివరాలు నమోదు చేసుకొని సమయానుసానంగా వారికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను అందించడంతో పాటు గర్భస్థ సమయంలో తీసుకోవలసిన పౌష్టిక ఆహారం, పాటించవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని తెలిపారు.పిల్లల సంక్షేమంలో భాగంగా టీకాలు,మందులు సకాలంలో అందించాలని సూచించారు. ఆసుపత్రిలో అందిస్తున్న సేవలపై ప్రజలను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, పారిశుద్ధ్యం విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని,ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. అనంతరం కాలేజ్ రోడ్డులో నిర్మిస్తున్న మహా ప్రస్థానం (వైకుంఠధామం)ను సందర్శించి కొనసాగుతున్న పనులను పరిశీలించారు. పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.ఓ.లు,భీష్మ,శ్రీధర్, వైద్యాధికారులు,సంబంధిత అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారితకు బ్యాంకులు చేయూతను అందించాలి

## - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతినిధి,ఫిబ్రవరి 24, సూర్య మేజర్ న్యూస్**
మహిళా సాధికారితకు బ్యాంకులు చేయూతను అందించాలని జిల్లా






కలెక్టర్ అభిలాష అభినవ్ బ్యాంక్ అధికారులను ఆదేశించారు.సోమవారం రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో బ్యాంకర్లతో సమావేశం ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,నేటి నుంచి ఈ నెల 28 వరకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మహిళల ఉన్నతి కోసం బ్యాంకులు ఎన్నో రకాల సదుపాయాలను కల్పిస్తున్నాయని తెలిపారు. మహిళలకు సంబంధించి ఆర్థిక అంశాలతో ముడిపడి ఉన్న అన్ని రకాల పథకాలపై మహిళలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. స్వయం సంఘాలకు చేయూతనివ్వడానికి ఎన్నో పథకాలు ఉన్నాయని, మహిళా సాధికారిత సాధించడానికి ఎంతగానో తోడ్పడతాయని తెలిపారు. మహిళలకు పొదుపుపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. బ్యాంకు సహకారంతో మహిళలు వాణిజ్య, వ్యాపార రంగాల్లో రాణించగలుగుతున్నారని తెలిపారు. ఆర్థిక అక్షరాస్యత పై మహిళలు అందరూ తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని అన్నారు.ఈ వారోత్సవాల్లో భాగంగా ఈ నెల 25న మంగళవారం 2కే రన్ నిర్వహించాలని,యువత, మహిళలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనేలా చర్యలు చేపట్టాలన్నారు.అనంతరం అధికారులతో కలిసి కలెక్టర్ ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్,ఆర్డిఓ రత్న కళ్యాణి,డిఆర్డిఓ విజయలక్ష్మి,డిఈఓ.పి.రామారావు, వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, డిఎంహెచ్ఓ రాజేందర్,డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి,డిహెచ్ఎస్ఓ రమణ, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శాసనమండలి సభ్యుల ఎన్నికల పోలింగ్

# పారదర్శకంగా నిర్వహించాలి

## - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాదు బ్యూరో,ఫిబ్రవరి 24, సూర్య మేజర్ న్యూస్:**
మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ నియోజకవర్గాల ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎం.ఎల్.సి. ఎన్నికలలో భాగంగా ఈ నెల 27వ తేదీన జిల్లాలో జరుగనున్న పోలింగ్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన



సమావేశ మందిరంలో మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ నియోజకవర్గ ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ ప్రక్రియ కొరకు నియమింపబడిన ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, అదనపు ప్రిసైడింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్‌రావులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఎం.ఎల్.సి. ఎన్నికల పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని తెలిపారు. ( మిగితా...2లో)

# పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.





**నిర్మల్ ఫిబ్రవరి 24, సూర్య మేజర్ న్యూస్**

పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్, పదవ తరగతి బోర్డు పరీక్షల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం బోర్డు పరీక్షల నిర్వహణపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మొత్తం జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలో కలుపుకొని 23 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో 6571 మంది ప్రథమ సంవత్సరం, 6562 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు, మొత్తం 13133 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నట్లు తెలిపారు. మార్చి 5 నుంచి 20 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలను నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ పరీక్షల నిర్వహణకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అనంతరం మాట్లాడుతూ, పదవ తరగతి పరీక్షలపై కలెక్టర్ సమీక్షిస్తూ, జిల్లాలో మొత్తం 47 పరీక్ష కేంద్రాలలో 9129 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు తెలిపారు. పదవ తరగతి పరీక్షలు మార్చి 21వ తేదీ నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరగనున్నాయని అన్నారు. ఇప్పటివరకు జిల్లాకు చేరుకున్న పరీక్షల సామాగ్రికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్ష, జవాబు పత్రాల తరలింపు సమయంలో తగిన భద్రతను ఏర్పాటు చేయాలన్నారు. ఎప్పటికప్పుడు జిల్లాకు చేరుకున్న పరీక్షల సామాగ్రిని నిర్దేశిత ప్రదేశాలను జాగ్రత్తగా భద్రపరచాలన్నారు. సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలను నిర్వహించాలన్నారు.ప్రతి పరీక్ష కేంద్రంలో త్రాగునీరు,వైద్య సిబ్బంది, ఓఆర్ఎస్ పొట్లాలు, ఇతర అత్యవసర మందులను అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్ష కేంద్రాల దగ్గర పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష జరుగుతున్నంతసేపు పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాలలో జిరాక్స్ కేంద్రాలను మూసి ఉంచే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా పరీక్షల సమయానికి తగ్గట్లుగా ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను నడపాలని సూచించారు.పరీక్షల నిర్వహణలో భాగస్వామ్యం అయ్యే అధికారులందరికీ శిక్షణను ఇవ్వాలని తెలిపారు. ఎటువంటి మాస్ కాపీయింగ్‌కు తావు లేకుండా పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి పరుశురాం, డిఈఓ పి.రామారావు,డిఎంహెచ్ఓ రాజేందర్, విద్యుత్ అధికారి వెంకటేశ్వర్లు, పోస్ట్ మాస్టర్ వెంకటరావు, ఇతర అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

---

# పోటీకి నిలబడని బీఆర్ఎస్ కాంగ్రెస్‌ను ఎలా ప్రశ్నిస్తారు.?

### - పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**మొదటి పేజీ తరువాయి...**

బీఆర్ఎస్‌ను ప్రజలు తిరస్కరిస్తే కేసీఆర్ ఫామ్ హౌస్‌లో పడుకున్నారని.. బీఆర్ఎస్ నాయకులు ఏ అభ్యర్థికి ఓటు వేయాలని ప్రచారం చేస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌ను గెలిపించవద్దని ప్రచారం చేస్తున్నారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి నిలబడని బీఆర్ఎస్ రాజకీయ పార్టీఏ కాదన్నారు.పోటీకి నిలబడని వారు కాంగ్రెస్‌ను ఎలా ప్రశ్నిస్తారని నిలదీశారు.

రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ



అభ్యర్థిగా నరేందర్ రెడ్డి విజయం విద్యరంగం అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.నైపుణ్యమైన విద్య ఉన్నత ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి వస్తాయన్నారు. తెలంగాణలో విద్యారంగం బలోపేతంలో నైపుణ్యమైన విద్యను అందించడంలో నరేందర్ రెడ్డి ముందు వరుసలో ఉంటాడన్నారు. ఎంతో మంది పేదలకు విద్యాబోధన తో నిరుద్యోగులకు భవిష్యత్తు కల్పించాడన్నారు. రాబోవు రోజుల్లో సీఎం రేవంత్ రెడ్డి హాయంలో విప్లవాత్మకమైన అభివృద్ధిని ప్రజలు చూస్తారన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట సీఎం రేవంత్ రెడ్డి నిలబెట్టుకున్నారన్నారు. రైతు భరోసా, రుణమాఫీ అమలు చేస్తున్నామన్నారు. బిజెపి, బీఆర్ఎస్ కు పదేళ్ల పరిపాలనలో ఏమి చేయలేదన్నారు. ఆ రెండు పార్టీలకు మాట్లాడే అర్హత లేదని తీవ్రంగా స్పందించారు. బిజెపి ప్రభుత్వం సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోసం చేసిందన్నారు. ఒక ఉద్యోగం కూడా ఇవ్వలేదు అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ ను అప్పుల రాష్ట్రంగా మార్చారని విమర్శించారు.

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి, ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క



మాట్లాడుతూ నరేందర్ రెడ్డిని గెలిపిస్తేనే పట్టభద్రులకు న్యాయం జరుగుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి, ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్న విషయాన్ని పట్టభద్రులు మర్చిపోవద్దని గుర్తు చేశారు.సీఎం రేవంత్ రెడ్డి ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న టీచర్ల పదోన్నతులు కల్పించారని.. బదిలీల ప్రక్రియను పూర్తి చేశారని అన్నారు. దీనివల్ల 5000 మంది ఆశ్రమ పాఠశాల టీచర్లకు ప్రయోజనం జరిగిందని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పుల వల్ల గంటకు మూడు కోట్లు వడ్డీ చెల్లించాల్సి వస్తుందని చెప్పారు. ఎన్నో ఆర్థిక సమస్యలు ఉన్నా.. తమ ప్రభుత్వం ఉద్యోగులు, విద్యార్థులకు మేలు చేస్తోందని అన్నారు.







టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ మాట్లాడుతూ పట్టభద్రులు ఆలోచించి ఓట్లు వేయాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ కోరారు.దూరదృష్టి ఉన్న నాయకుడు రేవంత్ రెడ్డి అని అన్నారు. పట్టభద్రుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రేవంత్ ధైర్యంతో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారన్నారు. 9 మాసాల్లో 56 వేల ఉద్యోగాలు ఇచ్చారని చెప్పారు. బీజేపీ కేంద్ర మంత్రులు కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి తెచ్చింది శూన్యం అంటూ వ్యాఖ్యలు చేశారు. పోటీకి నిలబడని బీఆర్ఎస్ నాయకులు ఏ మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు.

---

#### శాసనమండలి సభ్యుల ఎన్నికల పోలింగ్

# పారదర్శకంగా నిర్వహించాలి

### - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**మొదటి పేజీ తరువాయి...**

ప్రిసైడింగ్ అధికారి పోలింగ్ కేంద్రంలో పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగేలా పర్యవేక్షించాలని, ప్రిసైడింగ్ అధికారి డైరీ పై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ నెల 26వ తేదీన ఉదయం



9 గంటలకు జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవనంలో సామాగ్రి పంపిణీ కేంద్రానికి చేరుకోవాలని, సకాలంలో రిపోర్టు చేసి పోలింగ్ ప్రక్రియకు సంబంధించిన సామాగ్రి, బ్యాలెట్ పేపర్, బ్యాలెట్ బాక్సులను పరిశీలించి కేటాయించిన ప్రకారం ఉన్నవాటి వివరాలు సరి చూసి తీసుకోవాలని తెలిపారు. అనంతరం తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రానికి వెళ్లి సిట్టింగ్ ఏజెంట్లు కూర్చునేందుకు సీట్లు, ఉపాధ్యాయ-పట్టభద్రుల ఓటింగ్ కొరకు వేరువేరు కంపార్ట్మెంట్లు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. 27న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించాలని,ఈ జంట్ల సమక్షంలో పోలింగ్ ప్రారంభానికి ముందు, పోలింగ్ ముగిసిన తరువాత బ్యాలెట్ బాక్సులకు సీలు వేయాలని, సిబ్బందికి కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వహించాలని తెలిపారు. ప్రిసైడింగ్ అధికారి తన డైరీలో పోలింగ్ వివరాలను నమోదు చేయాలని, పోలింగ్ ప్రక్రియ వెబ్ కాస్టింగ్ ఉంటుందని, విధులలో నిర్లక్ష్యం లేకుండా వ్యవహరించాలని, పోలింగ్ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లు లేకుండా పూర్తి చేయాలని తెలిపారు. బ్యాలెట్ బాక్స్‌లో సీలుపై సిబ్బందికి శిక్షణ అందించారు. అనంతరం కలెక్టరేట్ లో పోలింగ్ విధులు నిర్వహించే ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ కొరకు ఫెసిలిటేషన్ సెంటర్ ను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు,ఉద్యోగులు ఫెసిలిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల నిర్వహణ సమర్థవంతంగా చేపట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు,ప్రిసైడింగ్ అధికారులు,సహాయ ప్రిసైడింగ్ అధికారులు, అదనపు ప్రిసడింగ్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

# శివాలయంలో పూజలు నిర్వహించిన మాజీ జెడ్పి చైర్మన్ శోభ సత్యనారాయణ గౌడ్

**సోన్, ఫిబ్రవరి 24 సూర్య మేజర్ న్యూస్:**

మండల కేంద్రంలో కొత్తగా విగ్రహ ప్రతిష్టాపన చేసిన శివాలయానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ వి శోభారాణి సత్యనారాయణ గౌడ్ సోమవారం స్వామివారిని దర్శించుకోవడం జరిగింది. వారు శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు మంగళ హారతులతో ప్రత్యేక పూజలను చేసి స్వామివారిని ఆరాధించడం జరిగింది.ఈ దేవాలయాన్ని ఎంతో కష్టపడి నిర్మించడానికి ముఖ్య కారకులైన సదానంద స్వామి ,ఇతర ప్రముఖులు దాతలు ముందుకు రావడం ఎంతో గర్వకారణం. అంతేకాకుండా ఈ కార్యక్రమాన్ని ఇంతగా విజయవంతం చేసిన సోన్ గ్రామ ప్రజలు, భక్తులందరినీ శోభారాణి సత్యనారాయణ గౌడ్ అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కౌన్సిల్ మెంబర్ నరేష్,శ్రీనివాస్,గంగాధర్, నరసయ్య మహిళ మణులు అందరూ పాల్గొనడం చాలా ఆనందదాయకమని ఈ సందర్భంగా ఆలయ పూజారులు ఆశీర్వచనాలతో మాజీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ వి శోభారాణి సత్యనారాయణ గౌడ్ ఆలయ కమిటీ తరఫున సన్మానించారు.



# సేవాలాల్ జీవిత చరిత్ర ప్రతి ఒక్కరికి ఆచరణీయం

## - జిల్లా కలెక్టర్ రాజార్షి షా

**అదిలాబాద్,ఫిబ్రవరి 24 మేజర్ సూర్య న్యూస్:**
సేవాలాల్ జీవిత చరిత్ర ప్రతి ఒక్కరికి ఆచరణీయమనే జిల్లా కలెక్టర్ రాజార్షి షా అన్నారు సోమవారం రాంలీల మైదానంలో సంతు శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించారు కుష్బూ గుప్త తో కలిసి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా సేవలల్ చిత్రపటానికి పూజలు చేశారు అంతకముందు లంబాడి సంస్కృతి ప్రకారం బోగ్బండార్ నిర్వహించారు. కాగా మహిళలు యువతులు సాంప్రదాయ దుస్తులు ధరించి నృత్యాలు ఎంతగానో








ఆకట్టుకోగా వారితో కలిసి ఐటిడిఏపీఓ జిల్లా కలెక్టర్ సాంప్రదాయ దుస్తులు ధరించి నృత్యాలు చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజా హర్షిషా మాట్లాడుతూ సమాజంలో ప్రతి మనిషి సమానమని ఎన్నో ఏళ్ల క్రితమే సంత్ శ్రీ శ్రీ సేవాలాల్ తెలియజేశారన్నారు అందరినీ అందర్నీ అక్కున చేర్చుకున్న మహనీయుడుగా కొనియాడారు ఆయన జీవిత చరిత్రను నేటితరం వారు తెలుసుకుంటూ కమ్యూనిటీకి సంబంధం లేకుండా సేవ చేస్తే సమాజంలో ఉన్న కష్టాలు తొలుగుతాయన్నారు ఆయన చూపిన మార్గం ద్వారా రాజ్యాంగంలో పలు ఆర్టికల్స్ ఉన్నాయని స్వాతంత్రం కూడా హైంసా మార్గం ద్వారానే సిద్ధించిందని తెలియజేశారు సేవాలాల్ సూక్తులను కేవలం లంబాడీలే కాకుండా అన్ని వర్గాల వారు ఆచరించాలని ఆయన కోరారు.

ఆదిలాబాద్ ఎంపీ జి నగేష్ మాట్లాడుతూ సంత్ శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ స్ఫూర్తితో బంజారా సమాజం స్వయంకృషితో రాణిస్తుండడం ప్రశంసనీయమని పేర్కొన్నారు సేవాలాల్ జయంతి ఉత్సవాలు ఎమ్మెల్యేలు పాయల శంకర్, అనిల్ జాదవ్, మాజీ మంత్రి జోగు రామన్న ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జాతీయ అధ్యక్షుడు అమర్ సింగ్ తిలావత్‌తో కలిసి ఎంపి సేవాలాల్ చిత్రపటానికి పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా లంబాడీలు వారి సాంప్రదాయ వృత్యాలు చేసి ఆకట్టుకున్నారు అనంతరం ఎంపీ నగేష్ మాట్లాడుతూ పట్టుదల కష్టపడే తత్వం వంటి అంశాలను సంత సేవాలాల్ మహారాజు నుంచి స్ఫూర్తిగా తీసుకొని అనుకున్న లక్ష్యాన్ని ఛేదించే వరకు అలుపెరుగక ప్రతి ఒక్కరు ముందుకు సాగాలన్నారు లక్ష సాధనలో అవంతరాలు సహజమని ఆత్మస్థైర్యంతో అధిగమించినప్పుడే గమ్యాన్ని చేరుకోవచ్చని తెలియజేశారు మహనీయున్ని ఆదర్శంగా తీసుకొని బంజారా సమాజం అనతి కాలంలోనే మంచి పురోభివృద్ధిని సాధించడం హర్షనీయమని పేర్కొన్నారు బంజారా కులస్తుల సమస్యలను పరిష్కరించేలా తన వంతుగా కృషి చేస్తానని తెలియజేశారు.

## తప్పుడు ఆరోపణలు చేస్తే సహించం

### - ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ పై విరుచుకుపడ్డ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

**కాగజ్ నగర్, ఫిబ్రవరి 24,సూర్య మేజర్ న్యూస్**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో సోమవారం సిర్పూర్ టీ. మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పత్రికా సమావేశంలో మాట్లాడుతూ సిర్పూర్ నియోజక వర్గానికి వలస వచ్చింది ఆర్.ఎస్.ప్రవీణ్ కుమారేనని మా కుటుంబం కాదని ఆయన




తీవ్ర స్థాయిలో విమర్శించారు. తాము వలస వాదులం కాదని మా తాతలు,తండ్రి,నేను,మా పిల్లలు అందరం ఇక్కడ పుట్టిన వాళ్ళమేనని ఇక్కడనే ఈ గడ్డ మీదనే అసువులు బాస్తామని ఆయన తెలిపారు. గత ఎన్నికల్లో బీఎస్పీ పార్టీ తరపున పోటీ చేసి కే.సి.ఆర్.కుటుంబాన్ని తీవ్ర పదజాలంతో తిట్టిన వ్యక్తి ఈ రోజు అదే బి.ఆర్.ఎస్.పార్టీ సంకలో చేరారని కొనప్ప అన్నారు.మేము ఆయనను ఎప్పుడు విమర్శించలేదని ఇక ముందు ఆయన మమ్మల్ని ఆంధ్ర వలసవాదులని,దోపిడీదారులు అని,గూండాలని,కాంట్రాక్టులుఇప్పించికమిషన్లుతీసుకున్నారని,మాఫియాలు నడుపుతున్నారని ఇంకోసారి లేని పోని అవాక్కులు,చవాకులు పేలితే చూస్తూ ఊరుకోబోమని, సిర్పూర్ ప్రజలు అమాయకులు కారని తనను మూడు సార్లు తన సేవా నిరతిని గుర్తించి ఎమ్మెల్యేగా గెలిపించారని, ఇకనైనా నాపై తప్పుడు ఆరోపనలు మానకుంటే తగిన గుణపాఠం చెపుతామని ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్‌ను కోణప్ప హెచ్చరించారు.

## బ్యాలెట్ బాక్స్ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

### - జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,ఫిబ్రవరి24, సూర్య మేజర్ న్యూస్**
మెదక్-నిజామాబాద్- ఆదిలాబాద్-కరీంనగర్ నియోజకవర్గాల పట్టభద్రులు, ఉపాధ్యాయ శాసనమండలి సభ్యుల ఎన్నికలలో భాగంగా ఈ నెల 27వ తేదీన ఉదయం 8 గం.ల నుండి సాయంత్రం 4 గం.ల వరకు జరుగనున్న పోలింగ్ కొరకు బ్యాలెట్ బాక్స్ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని వీడియో కాన్ఫెన్స్ హాల్ నందు జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, 'హరికృష్ణలతో కలిసి ఎన్నికల విభాగం అధికారులు,గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు,అభ్యర్థుల సమక్షంలో బ్యాలెట్ బాక్స్ ర్యాండమైజేషన్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 27న జరుగనున్న శాసనమండలి సభ్యుల ఎన్నికల పోలింగ్ నిర్వహణ కొరకు ర్యాండమైజేషన్ చేయడం



జరిగిందని తెలిపారు. పట్టభద్రుల ఎన్నికల కొరకు 48 జంబో బ్యాలెట్ బాక్సు కేటాయించగా అందులో 8 అదనపు బాక్సు, 48 స్మాల్ బ్యాలెట్ బాక్సు కేటాయించగా అందులో 8 అదనపు బాక్సు, ఉపాధ్యాయుల ఎన్నికల కొరకు 44 స్మాల్ బ్యాలెట్ బాక్స్ లు కేటాయించగా అందులో 8 అదనపు బాక్సును కేటాయించడం జరిగిందని తెలిపారు.జిల్లాలో 40 పట్టభద్రులు,18 ఉపాధ్యాయ ఎన్నికల కొరకు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ నెల 26వ తేదీన ఉదయం 10 గం.లకు ర్యాండమైజేషన్ ప్రక్రియలో కేటాయించిన ప్రకారంగా జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో బ్యాలెట్ బాక్సు, ఇతర సామాగ్రి పంపిణీ చేయడం జరుగుతుందని, భద్రతా చర్యల మధ్య పోలింగ్ కేంద్రాలకు తరలించడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేలా అధికారులు, ఏజెంట్లు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సంత్ సేవాలాల్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే


**బెల్లంపల్లి, ఫిబ్రవరి 24, సూర్య మేజర్ న్యూస్:**
సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు ఆదివారం బెల్లంపల్లి పట్టణంలోని ఐటీడీఏ నర్సరీ ఎదురుగా గల స్థలంలో బంజారాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే గడ్డం వినోద్,ఆర్డీఓ పి.హరికృష్ణలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా



సేవాలాల్ మహరాజ్, జగదాంబ అమ్మవారికి, మేరమ్మ యాడిని ఎమ్మెల్యే, ఆర్డీఓలు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వినోద్ మాట్లాడుతూ సేవాలాల్ బంజారా సమాజం అభివృద్ధికి సాంస్కృతిక ఆధ్యాత్మిక అభ్యున్నతికి ఎంతో కృషిచేశారని ఎమ్మెల్యే కొనియాడారు. సేవాలాల్ మహారాజ్, జగదాంబ అమ్మవారికి,మేరమ్మ యాడినీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బంజారా నాయకులు అజ్మెర శ్రీనివాస్,భూక్యా రాము నాయక్ పెద్ద సంఖ్యలో బంజారాలు తదితరులు పాల్గొన్నారు.

## మహా శివరాత్రి వేడుకలకు ముస్తాబైన కదిలి


**దిలావర్పూర్, ఫిబ్రవరి 25, సూర్య మేజర్ న్యూస్**



నిర్మల్ జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కదిలి మాత అన్నపూర్ణ పాపహరేశ్వర ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం నుండి గురువారం వరకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ అ ది [illegible] ల ు తెలిపారు. మంగళవారం పుణ్యహావచనం,అంకురార్పణ, ధ్వజరోహణము,బుధవారం మహాశివరాత్రి సందర్భంగా రాత్రి 10 గంటలకు అభిషేకం, బిల్వర్చన, నిషి పూజ, శివపార్వతుల కళ్యాణం, పల్లకి సేవ, గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

## మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర మహాసభలను విజయవంతం చెయ్యండి

**మందమర్రి, ఫిబ్రవరి 24, సూర్య మేజర్ న్యూస్.**
ఈ నెల 27, 28 తారీఖున నాగార్జునసాగర్ లో జరుగబోయే మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని మందమర్రి పట్టణ మాదిగ హక్కుల దండోరా పట్టణ ఇన్చార్జి కన్వీనర్ కోలుగురి విజయకుమార్, కో కన్వీనర్లు సుద్దాల జనార్ధన్, బత్తుల సరిత, బచ్చలి భీమయ్య లు పిలుపునిచ్చారు. సోమవారం మార్కెట్ ప్రాంతంలో మాదిగ హక్కుల దండోరా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో చర్మకార సంఘాల నాయకులు ముసునూరి రామకృష్ణ, ముసునూరి చంద్రశేఖర్, బుంగ ప్రకాష్ లతో కలిసి పోస్టర్లు ఆవిష్కరించగా బత్తుల సరిత, వినోద బొడ్డు వనిత కాంపల్లి లక్ష్మి ల చేతుల మీదుగా కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పట్టణ మాదిగ హక్కుల దండోరా పట్టణ ఇన్చార్జి కన్వీనర్ కోలుగురి విజయకుమార్ మాట్లాడుతూ మాదిగ హక్కుల దండోరా సంఘం ఆవిర్భావం నుండి మాదిగ జాతి పక్షాన నిరంతరం పోరాడుతూ జాతికి రావాల్సిన హక్కుల కోసం పాలకులను ప్రశ్నిస్తూనే ఉద్యమిస్తున్నామని అన్నారు. మాదిగలు భవిష్యత్తు రాజకీయ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జాతీయ అధ్యక్షులు దండు సురేందర్ మాదిగ, రాష్ట్ర తెలంగాణ అధ్యక్షులు కొంగరి శంకర్, మాదిగ దళితరత్న రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక రాజనర్సు ఆధ్వర్యంలో జరుగు మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కన్నూరి కృష్ణ, కొంకటి రవి, ఈ బాబు, మల్లంపల్లి మల్లయ్య, చింతల రాజు, పోగుల రాజేష్, చందు, రాజు, వాసాల సుజాత తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక కార్యకలాపాలను ప్రణాళికబద్ధంగా చేయండి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,ఫిబ్రవరి 24, సూర్య మేజర్ న్యూస్ :**

ఆర్థిక కార్యకలాపాలను ప్రణాళికబద్దంగా చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో లీడ్



డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, ఎస్.సి. కార్పొరేషన్ ఈ.డి. దుర్గాప్రసాద్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ.పురుషోత్తంలతో కలిసి భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఆధ్వర్యంలో రూపొందించి గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు ఆర్థిక కార్యకలాపాలను ప్రణాళికబద్ధంగా చేయాలని తెలిపారు. ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని, తెలివిగా నడుచుకోవాలని, బాధ్యతాయుతంగా అప్పు చేయాలని, సమయానికి తిరిగి చెల్లించి మంచి క్రెడిట్ స్కోర్ కొనసాగించాలని తెలిపారు. వచ్చే ఆదాయంలో నెలసరి బడ్జెట్ను ప్లాన్ చేసుకొని పొదుపు చేయాలని, మీ ముఖ్య అవసరాలను సరిగ్గా గుర్తించాలని తెలిపారు. ప్రతి ఒక్కరు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలని, పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలని, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రణాళిక రూపొందించి ఖర్చు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ బ్యాంకుల అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి వార్షిక పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**ఆసిఫాబాదు,ఫిబ్రవరి 24, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో మార్చ్ 21 నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరగనున్న 10వ తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు



కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణ సందర్భంగా జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో పరీక్షా కేంద్రాల ముఖ్య పర్యవేక్షకులు, శాఖ అధికారులు, పేపర్ కస్టోడియన్లు, రూట్ అధికారులు, సహాయ రూట్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జరగనున్న 10వ తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. పరీక్షల నిర్వహణ కొరకు జిల్లాలో 36 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, 6 వేల 41 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో మొబైల్, ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించడం జరగదని, పరీక్ష కేంద్రాల నిర్వహణ కొరకు పోలీస్, వైద్య, తపాలా, రెవెన్యూ అధికారుల సమన్వయంతో పని చేయాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పరీక్ష గదులను సూచించాలని, ఈ పరీక్షలలో 24 పేజీలతో ఒక బుక్ లేట్ లెట్ గా విద్యార్థులకు అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు వ్రాసేందుకు ముఖ్య పర్యవేక్షకులు, శాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని, సి. సి. కెమెరాల పర్యవేక్షణలో సమాధాన, ప్రశ్న పత్రాలను ఓపెన్ చేయడం, పరీక్ష ముగిసిన తరువాత సమాధాన పత్రాల సీలింగ్ నిబంధన ప్రకారం పూర్తి చేయాలని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పరీక్షలను సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ పరీక్షల అధికారి మర్యాల ఉదయభాను, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆధ్యాత్మికం మార్గదర్శనం..!

## -మహా కుంభమేళాకు తిర్యాణి మండలం నుంచి నుంచి భక్తులు

**తిర్యాని,సూర్య మేజర్ న్యూస్**

మహా కుంభమేళా సందడి ఈనెల 26 ముగియనుండడంతో. దేశంలోని హిందువుల మనస్సు లో ఆధ్యాత్మిక భావన నెలకొంది. సాధారణంగా సనా తన సంస్కృతి పరిరక్షణలో భాగంగా.. ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి కుంభమేళా నిర్వ హిస్తారు. అలా 144 ఏళ్లకోసారి వచ్చే మహా కుంభమేళాకు విశిష్ట ప్రాధాన్యం సంతరించు కుంది. ఇప్పటికే దేశ నలుమూలల నుంచి కోట్లాది మంది భక్తులు ప్రయాగ్రాజ్ త్రివేణి సంగమంలో పవిత్ర పుణ్యస్నానాలు చేసేం దుకు వెళ్తున్నారు. ఈ ఉత్సవం ఈనెల 26 మహాశివరాత్రి అద్భుతమైన ఘట్టంతో ముగియనుండటంతో.. అందరి ఆడు గులు ప్రయాగ్ర రాజ్ వైపే పడుతున్నాయి. కాగా మారుమూల ప్రాంతమైన తిర్యాని మండలం



నుండి జిల్లా నలుమూలల నుంచి సైతం భక్తులు వెళ్లి పుణ్యస్నాలు ఆచరించి ఆధ్యాత్మికంగా సంతృప్తి చెందుతున్నారు.మండలం నుంచి భక్తులు వాహనాలు ఏర్పాటు చేసుకుని జట్లుగా తరలి వెళ్తున్నారు. పుణ్యస్నానాలు ఆచరించడమే కాకుండా వారణాసి,అయోధ్య, కాశి, చంద్రపూర్ మహంకాళి, తదితర ప్రాంతాలకు సందర్శిస్తున్నారు.

### అదృష్టంగా భావిస్తున్నా - మార్క శంకర్ గౌడ్ భక్తుడు



144 సంవత్సరాల తర్వాత ఒక్కసారి వచ్చే మహా కుంభమేళలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నా. త్రివేణి సంగమంలో పవిత్ర పుణ్యస్నానం చేసినప్పుడు నాలో అంతులేని సంతోషం కలిగింది భావి తరాలకు ఆధ్యాత్మిక శోభను విస్తరించే మహా ఘట్టంగా కుంభమేళా చరిత్రలో నిలవనుంది.

### మిత్రులతో కలిసి వెళ్లాం - మంతెన వంశీ గౌడ్ తిర్యాణి



మహా కుంభమేళను దర్శించి త్రివేణి సంఘంలో పుణ్యస్నాన్ని ఆచరించడం అత్యంత పవిత్ర కార్యక్రమంగా నేను భావిస్తున్న మహా కుంభమేళ తో పాటు కాశి, వారణాసి, అయోధ్య లాంటి పుణ్య క్షేత్రాలను మిత్రులతో కలిసి దర్శించడం ఎంతో సంతోషాన్నిస్తుంది, నా జీవితంలో మరిచిపోని ఘట్టం ఈ మహా కుంభమేళా

### ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్న

## మాజీ కౌన్సిలర్ బాల్క శ్యాం

**కాగజ్ నగర్ ,ఫిబ్రవరి 24,సూర్య మేజర్ న్యూస్**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని సర్ సిల్క్ ఏరియాలో గత కొన్ని నెలలుగా మెయిన్ రోడ్డుపై మంచినీటి పైప్ లైన్ లీక్ అవడంతో వృధాగా పోతున్న నీరుతో పెద్ద మురికికుంట ఏర్పడి దానితో కాలనీవాసులకు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు మురుగునీటి నిల్వ ఉండడంతో ప్రధాన కాలువ కూడా



వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది దీనితో ఏరియాలోని పలువురికి దోమల బెడద ఎక్కువ పెరగడంతో కాలనీవాసులు అనారోగ్యం పాలవుతున్నారని ఈ విషయమై మున్సిపల్ లైన్మెన్ కు కాలనీవాసులు విన్నవించగా స్పందించకపోవడంతో కాలనీవాసులు అందరు కలిసి మాజీ కౌన్సిలర్ బాల్క శ్యామ్ సంప్రదించగా ఆయన తక్షణమే స్పందించి మున్సిపాలిటీ లైన్మెన్ కు ఫోన్ చేసి మెయిన్ వాటర్ పైప్ లైన్ లీకేజ్ అవ్వడంతో ఇక్కడ పెద్దగా నీరు. ని లుస్తూ కాలనీవాసులు వివిధ వ్యాధుల సోకి ఇబ్బందులు పడుతున్నారు వీలైనంత తొందరగా ఈ సమస్యకు పరిష్కారం చేయాలని మున్సిపాలిటీ అధికారులకు చరవాని ద్వారా సూచించడం జరిగింది స్పందించిన మున్సిపల్ లైన్మెన్ రెండు రోజుల్లోగా ఈ సమస్య పరిష్కారం చేస్తామని చెప్పడం జరిగింది కాలనీవాసులు మాజీ కౌన్సిలర్ కు అభినందనలు తెలిపారు

## 18 లక్షలు సీజ్ చేసిన సోన్ పోలీసులు

**సోన్, ఫిబ్రవరి 24 సూర్య మేజర్ న్యూస్:**

ఎమ్మెల్సీ ఎన్నికల విధులలో భాగంగా సోమవారం మండలంలోని గంజాల్ టోల్ ప్లాజా వద్ద పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. ఇదే సమయంలో సరైన పత్రాలు లేని రూ.18 లక్షల పట్టుకొని సీజ్ చేసినట్లు ఏఎస్పి రాజేష్ మీనా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మల్ నుండి ఆర్మూర్ వైపు వెళ్తున్న బొమ్మ కంటి రాజేశ్వర్ గౌడ్కు చెందిన కార్ నెంబర్ టిఎస్ 16 ఎఫ్ జి 8303 గంజాల్ టోల్ ప్లాజా వద్ద తనిఖీ చేయగ సరి అయిన పత్రాలు లేని 18 లక్షల రూపాయలు పట్టుకొని సీజ్ చేసినట్లు తెలిపారు. ఇట్టి రూపాయలను కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల అధికారులకు సమర్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోన్ సిఐ నవీన్ కుమార్, ఎస్సై గోపి, హెడ్ కానిస్టేబుల్ శంకర్, భీమేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## బీసీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు బీసీ సంక్షేమ సంఘం సంపూర్ణ మద్దతు

### - బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్

**మందమర్రి, ఫిబ్రవరి 24, సూర్య మేజర్ న్యూస్.**

ఉమ్మడి కరీంనగర్ - నిజామాబాద్ - అదిలాబాద్ - మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎన్నికల్లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ అభ్యర్థి బీసీ బిడ్డ ప్రసన్న హరికృష్ణకు బిసి సంక్షేమ సంఘం సంపూర్ణ మద్దతు తెలియచేస్తుందని మంచిర్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండిల్ల శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 60 శాతం పైగా ఉన్న బీసీ జనాభా నేడు చట్టసభల్లో 18% కూడా రాజకీయ ప్రాతినిధ్యం లేకుండా తరతరాలుగా అన్యాయం జరుగుతూనే వస్తున్నదని, బీసీల రాజకీయ ప్రతినిధ్యాన్ని పెంచడానికి పట్టభద్రులు కృషి చేయాలని కోరారు. విద్యావంతుడు, సామాజిక సేవకుడు ప్రసన్న హరికృష్ణ తను ఉద్యోగంలో ఉన్నప్పుడు తన వేతనంలో 30 శాతాన్ని సమాజ సేవకే ఉపయోగించటం, సమాజ సేవ కోసం తన ప్రభుత్వ ఉద్యోగానికి 18సం. ల సర్వీసు ఉండగానే రాజీనామా చేసి ఎన్నికల్లో పోటీ చేయటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, పట్టభద్రుల గొంతుకగా శాసనమండలిలో తన వాణి వినిపించే అవకాశం ఇవ్వాల్సిందిగా కోరారు. ప్రస్తుతం రాష్ట్రంలో జరగనున్న మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులు గెలిస్తే బిసిలకు రాజ్యాధికారం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు స్వచ్ఛందంగా మద్దతు తెలిపి బహుజన బిడ్డ ప్రసన్న హరికృష్ణ కు మొదటి, రెండోవ ప్రాధాన్యత ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## ఆన్ పే డ్యూటీ గా పరిగణించాలి

**శ్రీరాంపూర్,ఫిబ్రవరి24,సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం వద్ద సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం ఎస్ఓ టూ జిఎం సత్యనారాయణకి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్ రోజున గురువారం కార్మికులకు ఆన్ పే డ్యూటీగా పరిగణించాలని బి ఎం ఎస్ ఆధ్వర్యంలో డిమాండ్ చేయడం జరిగినది. సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బి ఎం ఎస్ శ్రీరాంపూర్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ నాతాడి శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏరియా కార్యదర్శి రాగం రాజేందర్, బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి మొగిలి, బీజేపీ నస్పూర్ పట్టణ అధ్యక్షులు సత్రం రమేష్, జాయింట్ సెక్రటరీ భూంపల్లి రమేష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ సతీష్, కాంపెల్లి తిరుపతి, నారశెట్టి రాజేశం, కుంట రాజు, బొమ్మ కంటి కిషన్, కరం దాస్, సతీష్ యాదవ్, కుమార్ అరుణక్క నగర్, ప్రవేట్ కాంట్రాక్ట్ కన్వీనర్ కలవేన స్వామి, కో కన్వీనర్ నీరటి సురేష్, అటికపురం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన కంది శ్రీనివాస్ రెడ్డి

**ఆదిలాబాదు,ఫిబ్రవరి 24,సూర్య మేజర్ న్యూస్**

మంచిర్యాలలో సీఎం రేవంత్ రెడ్డితో ఆదిలాబాద్ అసెంబ్లీ ఇంచార్జి



కంది శ్రీనివాస రెడ్డి భేటీ అయ్యారు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం గురించి మరియు నియోజకవర్గని అభివృద్ధి సంబందించిన విషయాలు చర్చించడం జరిగింది. కంది శ్రీనివాస రెడ్డి ఫోన్ లో ప్రత్యేక ప్రజెంటేషన్ చూసి సీఎం రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అభినందించారు.

## పురుగుల మందు సేవించి వివాహిత ఆత్మహత్య

**కడెం, ఫిబ్రవరి 24,సూర్య మేజర్ న్యూస్ :**

పురుగుల మందు సేవించి వివాహిత ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన కడెం మండలంలో చోటుచేసుకుంది. సోమవారం ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గంగాపూర్ పంచాయితీ పరిధిలోని దేవునిగూడెం గ్రామానికి చెందిన పెంద్రం రాజేశ్వరి అనే విహాహిత భార్యాభర్తలకు జరిగిన చిన్నపాటి వగ్వాదంతో మనస్థాపం చెంది గుర్తుతెలియని పురుగుల మందు సేవించి ఆత్మహత్య యత్నానికి పాల్పడిందన్నారు. కుటుంబీకులు రాజేశ్వరిని నిర్మల్ ఆసుపత్రికి తరలించి చికిత్సలు అందిస్తుండగ చికిత్స పొందుతూ రాజేశ్వరి మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి తల్లి సితభాయ్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టామన్నారు.

## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి - ఎంపీ నగేష్

**గుడిహత్నూర్: ఫిబ్రవరి 24 మేజర్ సూర్య న్యూస్:**

ఉపాధ్యాయ, పట్టభద్రుల బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులు గెలిపే లక్ష్యంగా బిజెపి నాయకులు ,కార్యకర్తలు కృషి చేయాలని ఎంపీ గేడం నగేష్ అన్నారు.మండల కేంద్రంలోని శివ కళ్యాణమండంలో సోమవారం బిజెపి నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ నగేష్ ముఖ్య



అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ బిజెపి నాయకులు కార్యకర్తలు నేరుగా ఎమ్మెల్సీ ఓటరు వద్దకు వెళ్లి బిజెపి అభ్యర్థులకు ఓటు వేసే విధంగా కృషి చేయాలన్నారు. నిరుద్యోగులు యువకులు ఎమ్మెల్సీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించి మాయమాటలు చెప్పి గద్దినెక్కిన కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు పతంగే బ్రహ్మానంద్, నాయకులు తాటి పెల్లిరాజు, కేంద్రే లక్ష్మణ్, వామన్ గిత్తే, కేంద్రే శివ,గణేష్ పటేల్,శైలేందర్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో మహారాష్ట్ర వాసి ఆత్మహత్య

**వాంకిడి ఫిబ్రవరి 24,సూర్య మేజర్ న్యూస్**

వాంకిడి మహారాష్ట్రకు చెందిన ఓ వ్యక్తి మద్యం మత్తులో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన సోమవారం మండల పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం..మహారాష్ట్రలోని చంద్రపూర్ జిల్లా, జీవితి తాలుక, హెరెవా గ్రామానికి చెందిన హెుడెబె సుదాం (33) అనే వ్యక్తికి భార్య సావిత్రిబాయితో పాటు ఇద్దరు ఆడ పిల్లలు, ఒక కుమారుడు ఉన్నారు. అయితే కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించే సుదాం పత్తి తీత సమయంలో వాంకిడి మండల ప్రాంతంలోనే కుటుంబంతో కలిసి వచ్చి కూలీ పనులకు వేళ్లేవాడు. గత కొంత కాలంగా మద్యనికి బానిసై కూలీ పనులకు వెళ్లి సంపాదించిన మొత్తం డబ్బులను మద్యానికే ఖర్చు చేసుకునేవాడు. ఆదివారం భార్యతో కలిసి అత్తగారిల్లు అయిన హిరాపూర్కు వెళ్లాడు. అప్పటికే మద్యం మత్తులో ఉన్న సుదాం.. కూలీ పనులు చేసి సంపాదించిన డబ్బులు తన వద్దే ఉండటంతో సోమవారం తన ద్వీచక్రవాహనంపై వాంకిడి మండల కేంద్రానికి వచ్చాడు. స్థానికంగా ఉన్న ఫర్టిలైజర్ దుకాణంలో పురుగుల మందు. కొనుగోలు చేసి అర్లీ గ్రామ శివారులోని పత్తి పంట చేళ్లలోకి వెళ్లి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. స్పృహ తప్పి పడిపోయి ఉండటాన్ని గమనించిన కొందరు వ్యక్తులు పోలీసులకు సమాచారం అందజేశారు. మృతుడి అన్న హెుడెబె సంతోష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## సమాజరత్న అవార్డు గ్రహిత సుకుమార్ ఫేట్కులే బృందం

**ఆదిలాబాద్,ఫిబ్రవరి 24,సూర్య మేజర్ న్యూస్**

మహాత్మ జ్యోతిరావు పూలే దంపతుల సాహిత్యాన్ని తెలుగు, హిందీ భాషల్లో అనువదిస్తూ పూలే ఆశయ సాధనకై కృషి చేస్తున్న ప్రముఖ సాహితీవేత్త హిందీ ఉపాధ్యాయులు, అఖిల భారతీయ మాలీ మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పెట్కులే మరియు మాలీ మహా సంగ నేతలు సురేష్ గురునులే, సతీష్ గురునులే, మురళీధర్ నాగోశే లకు గురు రవిదాస్ జయంతిని పురస్కరించుకొని ఆదివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ "సమాజారత్న" అవార్డులను ప్రధానం చేసి పూలమాల, మేమేంటో, ప్రశంస పత్రం ఇచ్చి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సుకుమార్ పేట్కులే మాట్లాడుతూ ప్రముఖ సాహితీవేత్త మధుబావల్కర్,కార్యక్రమానిర్వాహకులు గురు రవిదాస్ సేవా మండల్ అధ్యక్షులు రఘునాథ్ ఇట్కరే లు మహాత్మ జ్యోతిరావు పులే దంపతుల ఆశయ సాధనకై కృషి చేస్తున్న తనను మరియు తనతో పాటు అహర్నిశలు శ్రమిస్తున్న నలుగురికి సమాజారత్న అవార్డు ఇచ్చి



గౌరవించడం చాలా ఆనందం ఇచ్చిందని ఇదే స్పూర్తితో మరిన్ని సామాజిక సేవ కార్యక్రమాల్లో పాల్గొని తమ శేష జీవితాన్ని సామాజిక సేవ కోసం మాలీలు మరియు బహుజనుల అభ్యున్నతి కోసం పాటుపడతానని అన్నారు.

## పట్టభద్రులంతా ఏకమై నరేందర్ రెడ్డిని గెలిపించండి

**తలమడుగు ఫిబ్రవరి 24 సూర్య మేజర్ న్యూస్:**

ప్రస్తుతం ఉన్నటువంటి ఎంపీ గోడం నాగేష్ మాటలు జాగ్రత్త మాటలు తిన్నగా రానివ్వ ఉన్నతమైన స్థానంలో ఉండి చిల్లర చిల్లర మాటలు



మానుకోమ్మని మాజీ ఎంపీ సోయం బాబురావు అన్నారు. తలమడుగు మండలంలోని సాయిలింగి గ్రామంలో పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని పట్టభద్రులందరూ ఏకమై గెలిపించి గ్రాడ్యుయేట్ల అభివృద్ధికి కృషి తరిపే బాధ్యత మీపై ఉందని ప్రతి ఒక్కరు ఆయనకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిలు గోక గణేష్ రెడ్డి, బొల్లారపు బాబన్న, మాజీ ఎంపీపీ కళ్యాణం రాజేశ్వర్, శ్రీధర్, ఆనంద్ రావు,వెంకన్న యాదవ్, దేవన్న, గంగారం, మోహన్, విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో ప్రశాంతంగా టీజీ సెట్ పరీక్షలు - పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన జోనల్ అధికారి హెచ్ అరుణ కుమారి.

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 24, సూర్య మేజర్ న్యూస్:**

పీజీ సెట్ పరీక్షలు బెల్లంపల్లి పట్టణంలో ఆదివారం ప్రశాంతంగా జరిగాయి. పట్టణంలోని బాలుర సెంటర్ఆఫ్ఎక్సలెన్సీలో 790 మంది కి 19మంది విద్యార్థులు గైహాజరు కాగా 771 మంది హాజరయ్యారు. గల్స్



రెసిడెన్షియల్ లో 433 మందికి 7 గురు విద్యార్థులు గైర్హాజరు కాగా 426 మంది హాజరయ్యారు. కాసిపేట గురుకుల పాఠశాలలో 375 మంది విద్యార్థులకు15 మంది గైర్హాజరు కాగా 360మంది హాజరయ్యారు.నాలుగు పరీక్షా కేంద్రాల్లో మొత్తం 1890 మంది విద్యార్థులకు 41 మంది గైర్హాజర్ కాగా 1949మంది హాజరైనట్టు తెలిపారు.ఉదయం10 గంటలకు పరీక్షలు ప్రారంభం కాగా పరీక్షా కేంద్రాలను తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల జోనల్ అధికారి హెచ్ అరుణ కుమారి పరీక్ష కేంద్రాలు తనిఖీ చేశరు. పరీక్షలు పగడ్బందీగా ప్రశాంతంగా జరిగాయని ఆమె తెలిపారు. ఆమె వెంట ఆయా పాఠశాల ప్రిన్సిపల్ లు డి శ్రీధర్, సంతోష్, నిరూపమా, సత్తయ్య తదితరులు ఉన్నారు.

## తెలంగాణ జన సమితి పార్టీ కాంగ్రెస్ ఎమ్మెల్సీకి మద్దతు

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 24, సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణ జన సమితి పార్టీ బెల్లంపల్లి నియోజకవర్గ ఇన్చార్జి మందుగుల హరిప్రసాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో తమ పార్టీ మద్దతు కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి తెలుపుతున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్మెల్సీ కోదండరాం రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రెటరీ బి.బాబన్న, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ఎన్. రాంచెంద్రారెడ్డి ,జిల్లా ప్రధాన కార్యదర్శి గోనెల శ్రీనివాస్, జిల్లా సభ్యులు నీరటి రాజన్న ల ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు.



## తాండూర్ పట్టణంలో లోక కళ్యాణర్థం మహాలింగార్చన కార్యక్రమం

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 24, సూర్య మేజర్ న్యూస్:**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని అంగరంగ వైభవంగా మహ లింగార్చన లోక కళ్యాణం కొరకు సనాతన హైందవ ధర్మ పరిరక్షణ దేవాలయాల పరిరక్షణ కొరకు తాండూర్ పట్టణంలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం నందు నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు బోనగిరి చంద్రశేఖర్, కెశెట్టి సంతోష్ కుమార్ తెలిపారు. స్వస్తిశ్రీ క్రోధి నామ సం,, మాఘ బహుళ త్రయోదశి ఫిబ్రవరి 26 మహాశివరాత్రి బుధవారం రోజున సాయంత్రం 5 గంటల నుండి ధర్మ రక్షణ దేవాలయాల పరిరక్షణ కొరకు రక్షోఘ్నసూక్త సంపుటీకరణ సహిత మహాలింగార్చన ఇట్టి కార్యక్రమానికి ఎటువంటి టికెట్టు కాని విరాలాలు కాని చెల్లించే అవసరం లేదు పరిపూర్ణ భక్తి శ్రద్ధలే మూల్యంగా సహనము సంయమనమే అలంకారంగా సాగే ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వామ్యం అయి, ప్రతీ ఒక్కరు పాల్గొని పరమేశ్వరుడి కృపకు పాత్రులు కాగలరని, ఈ కార్యక్రమము సాయంత్రం 5 గంటల నుండి రాత్రి లింగోద్భవ సమయం వరకు ప్రముఖ వేద పండితులు ఉపాసకుల ఆధ్వర్యంలో కొనసాగుతుందని, కార్యస్థలం శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయం తాండూర్ బస్టాండ్ దగ్గర, విద్యా భారతి పాఠశాల ముందర అని ఇట్టి కార్యక్రమంలో ఎవరైనా పాల్గొనవచ్చని ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఓ ప్రకటనలో తెలియజేశారు.

## క్రీడలతోనే మానసిక ఉల్లాసం

**ఆదిలాబాద్ (జైనథ్ )ఫిబ్రవరి24,సూర్య మేజర్ న్యూస్**

క్రీడలతో మానసిక, శారీరక ధ్రుడత్వం పెరుగుతుందని, అవకాశాలను అందిపుచ్చుకుంటూ క్రీడాకారులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని మాజీ మంత్రి, బీ.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షులు జోగురామన్న అన్నారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని జైనథ్ మండలం దీపాయి గూడ గ్రామంలో నిర్వహించిన వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించారు.గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో జోగు ఆశన్న, భోజమ్మల స్మారకార్థం వాలీబాల్ పోటీలను ఏర్పాటు చేశారు.కార్యక్రమ ముఖ్య అతిథిగా మాజీ మంత్రి హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అంతకుముందు అతిథులకు గ్రామస్తులు డప్పు చప్పుల్ల నడుమ ఘన స్వాగతం పలికారు. క్రీడాకారులతో కలిసి సరదాగా వాలీబాల్ ఆడుతూ అక్కడున్న వారిని ఉత్సాహపరిచారు. ఈ మేరకు మాజీ మంత్రి జోగురామన్న మాట్లాడుతూ... యువతలో స్నేహభావం పెంపొందించేందుకు పోటీలు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించి వారి ప్రతిభను వేలికితీయలన్న ముఖ్య ఉద్దేశంతో పోటీలను నిర్వహిస్తున్నామని, వారిని ప్రోత్సహించేందుకు ఎల్లవేళలా ముందుంటామని తెలిపారు. గెలుపోతములను సమానంగా స్వీకరిస్తూ ముందుకు సాగాలన్నారు. ఓడిన వారు మరింత పట్టుదలతో సాధన చేసి ఉన్నత లక్ష్యాల వైపు అడుగులు వేయాలని దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో దీపాయిగూడ మాజీ సర్పంచ్ బొల్లి గంగన్న, రైతుబంధు సమితి మండల మాజీ అధ్యక్షులు లింగారెడ్డి, మాజీ ఎంపీపీ గోవర్ధన్, లోక చైతన్య రెడ్డి, లోక కృష్ణా రెడ్డి, పండ్ల శీను, చుక్క బోట్ల కేశవ్,అల్లకొండ అశోక్, రామ్ ప్రసాద్, దేవర్ధి గణేష్, బి, సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

